# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 16.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 322 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


గురువారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి ఉదయం 6-23 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: మఖ సాయంత్రం 6-13 వరకు. వర్జ్యం: రాత్రి 3-16 నుంచి తెల్లవారుజామున 5-04 వరకు. రాహుకాలం: పగలు 1-49 నుంచి పగలు 3-26 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-03 నుంచి ఉదయం 10-54 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-05 వరకు. అమృతకాలం: పగలు 3-33 నుంచి సాయంత్రం 5-20 వరకు.

## స్లొవేకియా ప్రధానిపై కాల్పులు



ప్రాణాపాయ స్థితిలో రాబర్ట్ ఫికో

పోలీసుల అదుపులో దుండగుడు › 12

## యూకే పార్లమెంట్ బరిలో కరీంనగర్ బిడ్డ



శనిగరం గ్రామానికి చెందిన ఉదయ్‌ని అభ్యర్థిగా ప్రకటించిన లేబర్ పార్టీ

నార్త్‌బెడ్‌ఫోర్డ్ షైర్ నుంచి బరిలోకి › 7

# గుండె మండిన రైతు.. అండగా బీఆర్ఎస్





ధాన్యం కొనుగోలు చేయాలని బుధవారం బోధన్-హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించిన కామారెడ్డి జిల్లా మహమ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ రైతులు; మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చిట్కుల్‌లో మెదక్-సంగారెడ్డి రహదారిపై అన్నదాతల రాస్తారోకో

## పుట్టుకలోనే ఇమ్యూనిటీ గుట్టు!

బిడ్డ పుట్టే విధానంతో రోగనిరోధకశక్తిలో తేడాలు

సాధారణ ప్రసవమైతే బిడ్డకు మంచి ఇమ్యూనిటీ

సిజేరియన్‌తో రోగనిరోధకత స్థాయిలు అంతంతమాత్రమే

కేంబ్రిడ్జి, చైనా శాస్త్రవేత్తల సంయుక్త అధ్యయనం › 12



## నీకు ఇక్కడేం పని? గెటవుట్!

మెప్మా ఉద్యోగిని పట్ల ఎమ్మెల్యే దురుసు ప్రవర్తన

మనస్తాపంతో ఉద్యోగానికి గంగామణి రాజీనామా › 10






# నేడు రాష్ట్రవ్యాప్త నిరసన

## బీఆర్ఎస్ శ్రేణులకు అధినేత కేసీఆర్ పిలుపు

- కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా వడ్లు
- కొనకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం
- రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కి రైతన్న నిరసన
- భరోసాగా నిలవాలని కేసీఆర్ నిర్ణయం
- బోనస్‌పై నాలుక మర్లేసిన సర్కార్
- సన్నవడ్లకే బోనస్ అంటూ కొత్త పల్లవి
- ఇంతకుమించి వంచన ఉండదని ఫైర్



హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ): వ్యవసాయానికి కరెంటు, నీళ్లు ఇవ్వకుండా అన్నదాతను ఏడిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పండించిన వడ్లు కొనకుండా గోస పెడుతున్నది. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల బస్తాలు పేరుకుపోయి, వానకు తడుస్తుంటే పట్టించుకోని సర్కారు తీరు చూసి గుండెమండిన అన్నదాతలు బుధవారం రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. ధాన్యం › 2వ పేజీలో

ధాన్యం కొనుగోలులో జాప్యంపై బుధవారం రాష్ట్రవ్యాప్తంగా రైతులు రోడ్డెక్కారు. అకాల వర్షాలకు తడిసిన వడ్లు మొలకెత్తుతున్నా సర్కారు పట్టించుకోకపోవడంపై కన్నెర్ర చేశారు. గుండె మండిన రైతులు ధాన్యం కుప్పలకు నిప్పు పెట్టారు. ధాన్యం తెచ్చి నెల రోజులైనా కాంటా కావడంలేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేటలో రైతులు రాస్తారోకో చేశారు. కామారెడ్డి జిల్లా మహమ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ రైతులు బోధన్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ధాన్యం కొనుగోలు చేయాలని బైఠాయించారు.

తూకం వేసిన ధాన్యాన్ని లారీల కొరతతో మిల్లులకు తరలించడంలేదని మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చిట్కుల్‌లో రైతులు ఆందోళనకు దిగారు. అకాల వర్షానికి మొలకెత్తిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని సూరేపల్లి, పచ్చర్లబోడుతండా గ్రామస్థులు బుధవారం వేర్వేరుగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. బీబీనగర్ మండలం గూడూరులో రైతులు ధాన్యాన్ని రోడ్డుపై పోసి నిప్పంటించి నిరసన తెలిపారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, లేదంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# సన్నవడ్లకే బోనస్?

### కాంగ్రెస్ మరో దగా!

- సన్నాలకు బోనస్ ఇస్తేనే సాగు పెరుగుతది
- దొడ్డు వడ్లను ఎఫ్‌సీఐ ఎలాగూ కొంటది
- సన్నవడ్లకే మేము బోనస్ ఇచ్చి కొంటం
- విలేకరులతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్
- ఇదే జరిగితే దొడ్డు వడ్ల రైతులకు సున్నమే!
- రాష్ట్రంలో ఎక్కువ సాగయ్యేది దొడ్డు వడ్లే
- మొన్నటిదాకా బోనసంటూ గొప్పలు..
- తీరా ఇప్పుడు సన్నాలకేనంటూ మెలిక › 2



## రుణమాఫీకి కార్పొరేషన్

వానకాలం వచ్చేలోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి: సీఎం

ఈ నెల 18న రాష్ట్ర క్యాబినెట్ భేటీ › 10


